మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 116 ఆదివారం 12 - 10 - 2025 పేజీలు: 8 వెల: 4


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



3లో..

## కర్నూలు జేసీగా బాధ్యతలు స్వీకరించిన నూరుల్ కమర్



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పేర్కొన్నారు. ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రెటరీ గా పనిచేసి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నియమితులైన సందర్భంగా శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ గా నూరుల్ కమర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి జాయింట్ కలెక్టర్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారుల సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను దృష్టిలో పెట్టుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.



## నంద్యాల జేసీగా బాధ్యతలు స్వీకరించిన కొల్ల బత్తుల కార్తీక్

మనగళం, నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం కొల్ల బత్తుల కార్తీక్ నూతన జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ చాంబర్లో అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల

2 లో..



## ఉత్తర కొరియా శక్తి ప్రదర్శన

– హ్వాసోంగ్-20 ఆవిష్కరణతో అంతర్జాతీయ వర్గాల్లో ఆందోళన

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ప్యాంగ్యాంగ్: ఉత్తర కొరియా మరోసారి తన సైనిక శక్తిని ప్రపంచానికి చాటింది. వర్కర్స్ పార్టీ స్థాపనకు 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్యాంగ్యాంగ్లో రాత్రివేళ భారీ సైనిక కవాతు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రష్యా, చైనా, వియత్నాంకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధులు ప్రత్యక్షంగా హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కవాతులో ఉత్తర కొరియా తాజా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి

2 లో..

## ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఫరూక్



మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం మంత్రి ఫరూక్ ఏర్పాట్లను పరిశీలించారు. నన్నూరు టోల్గేట్ సమీపంలోని రాగమయూరి సభ ప్రాంగణాన్ని టిటిడి పాలకమండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ తో కలిసి మంత్రి పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి ఫరూక్ సూచించారు.

## రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ పంపిణీ

– ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామానికి చెందిన దుంపల నాగేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద అందిన ఆర్థిక సహాయాన్ని ఎంపీ తన కార్యాలయంలో అందజేశారు. దుంపల నాగేష్ ఆరోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అనంతరం వైద్య ఖర్చుల సహాయం కోసం ఎంపీ నాగరాజు ను సంప్రదించి సీఎం రీలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోగా రూ.59,879 మంజూరు అయ్యాయి. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేందుకు సహకారం అందించిన ఎంపీ కి లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధిని అందిస్తున్నట్లు తెలిపారు.

## ఏఐ, సెమీకండక్టర్ రంగాల్లో భారత్ వేగం ఆశ్చర్యకరం



– క్రిస్టియానో ఆమోన్తో ప్రధాని సమావేశం

మన గళం, న్యూఢిల్లీ : భారత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్ మరియు నైపుణ్యాభివృద్ధి రంగాల్లో సాధిస్తున్న పురోగతిని అంతర్జాతీయ వేదికలు ప్రశంసిస్తున్నాయి. ఈ క్రమంలో క్వాల్కాం సిఇఒ మిస్టర్ క్రిస్టియానో ఆర్. ఆమోన్తో జరిగిన సమావేశం కీలకంగా మారింది. ఈ సమావేశంలో భారత ప్రధాన మంత్రి, దేశంలో, డిజిటల్ ఇన్నోవేషన్, సెమీకండక్టర్ తయారీ, స్కిల్లింగ్ మిషన్ల పురోగతిపై విశదీకరించి మాట్లాడారు. ప్రధాని

2 లో..

# ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

- మన కుటుంబ కార్యక్రమంలా భావించాలి
- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- అధికారులు సమన్వయంతో మెలగాలి.... చిన్నపొరపాటు జరక్కూడదు
-మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్



మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలో ప్రధాని మోడీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పేర్కొన్నారు. జిల్లాలో అక్టోబర్ 16 వ తేదీన ప్రధాన మంత్రి పర్యటించనున్న నేపథ్యంలో శనివారం ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో సభా ప్రాంగణంలోని కంట్రోల్ రూమ్ లో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు ప్రధాని వస్తున్న క్రమంలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మన కుటుంబంలో జరుగుతున్న ఒక కార్యక్రమంగా భావించి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. రాబోయే 3 - 4 రోజులు రాత్రి, పగలు కష్టపడి పని చేస్తేనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలమన్నారు. సభా ప్రాంగణంలో పార్కింగ్ వద్ద 1-2 ర్యాంపు లు

2 లో..

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గిర్ నేషనల్ పార్క్ పర్యటన

– సంప్రదాయాలు, ప్రకృతి సంరక్షణపై కీలక సందేశం



మన గళం, న్యూఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గుజరాత్లోని ప్రసిద్ధ గిర్ నేషనల్ పార్క్ను సందర్శించారు. ఆసియాటిక్ సింహాల ఏకైక స్వభావిక నివాసస్థలం అయిన ఈ అడవి ప్రాంతంలో ఉన్న జీవవైవిధ్యాన్ని ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా అడవి పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మరియు పర్యావరణ సమతుల్యత గురించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గిర్ అడవిని ప్రపంచ ప్రఖ్యాతి గడించిన వన్యప్రాణి నిలయంగా నిలబెట్టడంలో

2 లో..

## ఇండిగో విమానం ముందు అద్దం పగిలి కలకలం

– పైలట్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది



మన గళం, న్యూఢిల్లీ : మధురై నుంచి 76 మంది ప్రయాణికులతో ముంబైకి బయలుదేరిన ఇండిగో విమానానికి శనివారం తృటిలో భారీ ప్రమాదం తప్పింది. ప్రయాణం చివరి దశలోకి వచ్చేసరికి,

2 లో..

# ఉత్తర కొరియా శక్తి ప్రదర్శన



హ్వాసోంగ్-20ను ప్రదర్శించింది. తమ అణు వ్యూహాత్మక శక్తిలో ఇది అత్యంత శక్తిమంతమైన క్షిపణి అని అక్కడి ప్రభుత్వ మీడియా ప్రకటించింది. అమెరికా ఖండాన్ని చేరుకునే పరిధి కలిగిన ఆయుధంగా దీన్ని అభివర్ణిస్తున్నారు. దీంతో పాటు సుదూర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ లాంచింగ్ వాహనాలు కూడా ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. వేదికపై కిమ్ జాంగ్ ఉన్ పక్కనే రష్యా భద్రతా మండలి డిప్యూటీ హెడ్ దిమిత్రి మెద్వెదేవ్, చైనా ప్రధాన మంత్రి లీ చియాంగ్, వియత్నాం నేత టో లామ్ కూర్చోవడం ఉత్తర కొరియా అంతర్జాతీయ మైత్రి వలయాన్ని స్పష్టంగా చూపించింది. ఈ దేశాలతో కలిసి త్రైపాక్షిక బలమైన బ్లాక్‌ను నిర్మించే ప్రయత్నం జరుగుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రసంగంలో కిమ్ జాంగ్ ఉన్ తమ సైన్యం అజేయమని ప్రకటిస్తూ, విదేశాల్లో తమ సైనికులు "అంతర్జాతీయ న్యాయం కోసం" పోరాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న ఉత్తర కొరియా దళాల్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దక్షిణ కొరియా అంచనాలు ప్రకారం ఈ యుద్ధాల్లో వందలాది ఉత్తర కొరియా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ కూటమి బలపడుతున్న సమయంలో ఉత్తర కొరియా చేపట్టిన ఈ బలప్రదర్శనకు వ్యూహాత్మక ప్రాధాన్యం ఉందని నిపుణులు అంటున్నారు. ఇది కేవలం పరేడ్ మాత్రమే కాకుండా, ఆసియా భూభాగంలో మారుతున్న శక్తి సమీకరణాలకు ఒక పెద్ద హెచ్చరికగా అభివర్ణిస్తున్నారు.

### ఏఐ, సెమీకండక్టర్ రంగాల్లో
# భారత్ వేగం ఆశ్చర్యకరం

స్పష్టం చేస్తూ – భారత్ ప్రపంచానికి అవసరమైన టెక్నాలజీలను కేవలం వినియోగించే దేశంగా కాకుండా, వాటిని రూపుదిద్దే శక్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. సెమీకండక్టర్లు, ప్రాసెసర్ డిజైన్స్ నుంచి ఆధారిత డిజిటల్ సొల్యూషన్ల వరకు భారత్ సామర్థ్యాన్ని ప్రపంచం గుర్తిస్తున్నదని ఆయన వెల్లడించారు.

**భారత్‌లో అపార ప్రతిభ – ప్రపంచానికి నూతన టెక్ హబ్**

ఈ సందర్భంగా క్వాల్కాం చీఫ్ క్రిస్టియానో ఆమోన్, భారతదేశంలోని యువ శక్తి, సాంకేతిక ప్రతిభ, భారీ మానవ వనరులపై తన అభిప్రాయం తెలియజేస్తూ, "భారత్‌లో ఉన్న టాలెంట్ ప్రపంచంలో మరెక్కడా లేదు. ఇక్కడి స్థాయి, ఇన్నోవేషన్ వేగం, ప్రభుత్వ సహకారం సెమీకండక్టర్ మరియు రంగాలకు పెద్ద బలం" అని అన్నారు. దేశంలో ఇప్పటికే సెమీకండక్టర్ తయారీ యూనిట్లు, అధునాతన ల్యాబ్‌లు, డిజిటల్ రీసెర్చ్ సెంటర్లు భారీ ఎత్తున ఏర్పడుతున్నాయి. గ్లోబల్ కంపెనీలు భారత మార్కెట్‌ను కేవలం వినియోగదారుల ఆధారితంగా కాకుండా, ఇన్నోవేషన్ ప్రధాన కేంద్రంగా చూస్తున్న తరుణంలో, క్వాల్కాం వంటి దిగ్గజ సంస్థలు ముందుకు రావడం స్ట్రాటజిక్ ప్రాధాన్యం సంతరించుకుంది.

**భారత్ భవిష్యత్ టెక్నాలజీలకు నడిబొడ్డుగా**

ప్రధాని మాట్లాడుతూ, "మా లక్ష్యం ప్రపంచ భవిష్యత్‌ను తీర్చిదిద్దే టెక్నాలజీల కేంద్రంగా భారతదేశాన్ని నిలబెట్టడం. మా యూత్ స్కిల్‌తో, మా స్థాయి స్కేల్‌తో, ప్రపంచ సవాళ్లకు సమాధానాలు భారత నేలపై తయారవుతాయి" అని చెప్పారు. ఆధారిత పాలసీ అమలు నుంచి డిజిటల్ ఇండియా మౌలిక వసతుల వరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు టెక్ ఎకోసిస్టమ్‌ను శక్తివంతం చేస్తున్నాయని కూడా ఆయన వివరించారు. సెమీకండక్టర్‌లలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు క్వాల్కాం వంటి ప్రముఖ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నట్లు సమాచారం. భారత్‌లో చిప్ డిజైన్, ప్రాసెసర్ అభివృద్ధి, రీసెర్చ్ కోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ అంతర్గత వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి.

### రాష్ట్రపతి ద్రౌపది ముర్మ
# గిర్ నేషనల్ పార్క్ పర్యటన

స్థానిక గిరిజన సముదాయాల పాత్రను రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు

పర్యటనలో భాగంగా రాష్ట్రపతి స్థానిక గిరిజన ప్రజలతో కూడా మాట్లాడారు. వారి జీవన విధానం, అడవితో మమేకమై జీవించే వారి ప్రకృతి-స్నేహపూర్వక సంస్కృతి ఆమెను ఆకట్టుకుంది. గిరిజనులు పాటిస్తున్న సంప్రదాయ పద్ధతులు కేవలం జీవనోపాధి కోసం మాత్రమే కాకుండా ప్రకృతి సంరక్షణకు కూడా మద్దతుగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు. ఆధునిక అభివృద్ధి ఎంత వేగంగా జరిగినప్పటికీ, మన మూలాలు, సంప్రదాయాలు మరచిపోవద్దని రాష్ట్రపతి గుర్తుచేశారు. వికాసం అంటే కేవలం కట్టడాలు, రహదారులు నిర్మించడం మాత్రమే కాదు, మన చుట్టూ ఉన్న ప్రకృతి సంపదను కాపాడుతూ ముందుకు సాగడమే నిజమైన ప్రగతి అని ఆమె పేర్కొన్నారు. గిరిజన సమాజం అనుసరిస్తున్న సహజ జీవన శైలి, తరం తరాలుగా ప్రకృతితో సామరస్యంగా జీవించే తత్వం ఈ కాలంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్రపతి తెలిపారు. గిర్ నేషనల్ పార్క్‌లో అధికారులు, అటవీ సంరక్షణ సిబ్బంది చేపట్టిన చర్యల గురించి ఆమె ప్రశంసలు కురిపించారు. ఆసియాటిక్ సింహాలను రక్షించడంలో ప్రపంచవ్యాప్తంగా ఈ పార్క్ ఆదర్శంగా నిలిచిందని ఆమె అభిప్రాయపడ్డారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో ఈ సందర్శన మరోసారి ప్రతిపాదించింది. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రదర్శించబడ్డాయి. స్థానికంగా తయారయ్యే హస్తకళా ఉత్పత్తులను ఆమె ఆసక్తిగా పరిశీలించారు. ప్రకృతి సంరక్షణ మరియు సంప్రదాయ జీవన విధానానికి గుర్తింపుగా ఈ పర్యటన ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఇండిగో విమానం ముందు అద్దం పగిలి కలకలం

కాక్‌పిట్‌లోని ముందు భాగం విండ్‌షీల్డ్‌లో పగుళ్లు ఏర్పడటాన్ని పైలట్ గమనించాడు. వెంటనే పరిస్థితిని అర్థం చేసుకున్న పైలట్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు అత్యవసర సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న ముంబై విమానాశ్రయ అధికారులు వెంటనే అత్యవసర సన్నద్ధత చర్యలు చేపట్టారు. రన్‌వేపై సేఫ్టీ టీములు, అగ్నిమాపక విభాగం, మెడికల్ సిబ్బంది సిద్ధంగా ఉంచబడ్డారు. అప్రమత్తంగా విమానాన్ని నెమ్మదిగా కిందకు దించిన పైలట్, ఎలాంటి ఆటంకం లేకుండా సురక్షిత ల్యాండింగ్ చేయగలిగాడు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ల్యాండింగ్ అనంతరం విమానాన్ని ప్రత్యేక బే నంబర్ 95 వద్ద నిలిపి సాంకేతిక సిబ్బంది పరిశీలన ప్రారంభించారు. ముందుభాగం అద్దం పూర్తిగా చెదిరిపోకపోయినప్పటికీ, పగుళ్లు విస్తరించే ప్రమాదం ఉండటంతో వెంటనే ప్రయాణికులను కిందకు దించారు. ఈ సంఘటన కారణంగా అదే విమానం ద్వారా ముంబై నుంచి మధురైకి వెళ్లాల్సిన తిరుగు ప్రయాణాన్ని అధికారులు రద్దు చేశారు. విమాన అద్దం పగిలడానికి కారణం ఏమిటనే దానిపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. గాల్లో ఒత్తిడి మార్పుల కారణంగా జరిగిందా లేదా సాంకేతిక లోపమే కారణమా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. ఇండిగో ఎయిర్‌లైన్స్ నుంచి ఈ ఘటనపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నంద్యాల జేసీగా బాధ్యతలు స్వీకరించిన కొల్ల బత్తుల కార్తీక్

కార్తీక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిపాలనలో సమర్థత, పారదర్శకతను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేసే దిశగా అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

# ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం



ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పంపిణీతో.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత ప్రాంతాల్లో భోజన ఏర్పాట్లు చేసి ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి ఏ వాహనం ఎక్కడికి వెళ్లాలనే విషయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిం చాలన్నారు. స్థానికంగా టోల్ గేట్స్ వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున ఒక రోజు పాటు టోల్ ఫీజు లేకుండా ఫ్రీగా ఓపెన్ చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభకు సాధారణ ప్రజానీకం కూడా వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రధాని పర్యటన ను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో విజయవంతం చేద్దామని తెలిపారు. ప్రధానమంత్రి ప్రొగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శ్రీశైలం దర్శనం పూర్తి చేసు కున్న అనంతరం మధ్యాహ్నం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభకు ప్రధాని హాజరవుతారని చెప్పారు. సభకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు రానున్నందున ఏర్పాట్లు పకడ్బందీగా చేయా లని సూచించారు. జర్మన్ హ్యాంగర్ బయట కూడా అవసరమైన బ్యారికేడింగ్, లైటింగ్ తదితర సదుపా యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జిలను ఆదేశించారు. సభ ప్రాంగణం లోనికి పెన్, నోట్స్, మ్యాచ్ బాక్స్, సిగరెట్, స్నాక్స్ లాంటివి ఏవీ అనుమతించడం జరగదని, కేవలం నీటిని కప్ ల ద్వారా ట్రే లో అందిస్తారన్నారు. సభకు హాజరు అయ్యే ప్రతి ఒకరు ఖచ్చితంగా 12 గంటలకు సభలో ఉండాలన్నారు. ప్రజలను బస్సులో తీసుకొని 12 గంటల లోపు వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. పార్కింగ్ కి సంబంధించి 350 ఎకరాలలో 11 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీవీఐపీ పార్కింగ్ కి సంబంధించి అదనంగా 40 ఎకరాల విస్తీర్ణంలో సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ కి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన పనులు జరుగుతు న్నాయన్నారు. 11 రోడ్లలో ఏ రోడ్డు ఏ పార్కింగ్ కి వెళ్తుందనే విషయాలను వెరిఫై చేసుకోవాలని, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహిం చుకోవాలని సూచించారు. సెక్యూరిటీ పరంగా 250 సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తారన్నారు. అందుకు సంబంధించిన హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ స్టేట్ ఫైబర్, జియో, ఎయిర్టెల్ వారు చూసుకోవాలన్నారు. అదే విధంగా కంట్రోల్ రూమ్ లో ఉండే ఎల్ఈడి స్క్రీన్ లో రియల్ టైమ్ బ్రాడ్కాస్టింగ్ డిస్ప్లే జరగాలన్నారు. ఒక పార్కింగ్ స్థలంలో ప్రక్కన ఉన్న కెనాల్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని హెచ్ ఎన్ ఎస్ ఎస్ , ఇరిగేషన్ ఎస్ఈ లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి మాట్లాడుతూ పార్కింగ్ ఏరియాలో ఫుడ్ కౌంటర్, మెడికల్ టీమ్, సౌండ్ సిస్టం, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియాలో పార్కింగ్ నెంబర్ తో సైన్ బోర్డు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నల్ల మట్టి ఉన్న పార్కింగ్ ఏరియాలో వర్షం కురిసినప్పుడు వాహనాలకు ఇబ్బంది రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధించిన పార్కింగ్ ఇన్చార్జి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిపాడ్ దగ్గర ఉన్న వి.వి.ఐ.పి ఉన్న సందర్భంలో వారికి సంబంధించిన గ్రీన్ రూమ్, మొదలగు సదుపాయాలు పక్కాగా నిర్వహించుకోవాలని అన్నమ య్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచించారు. హెలిపాడ్ దగ్గర రోడ్డు కండిషన్ చెక్ చేసుకోవాలని, అలాగే బారికేడింగ్ పక్కాగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏదైనా చిన్న చిన్న మార్పులకు ఆదేశాలు వచ్చిన వాటికి అనుగుణంగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశిం చారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. రేపటి లోపల బారి కెడింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. సభకు వచ్చిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేయడం జరుగుతుం దన్నారు. కొన్ని పార్కింగ్ ప్రదేశాల్లో ర్యాంప్ ఏర్పాట్లు చేయాలన్నారు. రేపటి నుండి సభ ప్రాంగణం ఎస్.పి.జి వారి ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు. ఎస్.పి.జి సెక్యూరి టీకి సహకరించాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రధానమ oత్రి పర్యటన ను విజయవంతం చేద్దామన్నారు. 2004వ సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఓర్వకల్లు వచ్చారని, 21 సంవత్సరా లు తర్వాత కర్నూలు జిల్లాకు ప్రధానమంత్రి మోడీ రానున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఐఏఎస్ అధికారి ప్రసన్న వెంకటేష్, విజయ సునీత, శివ్ నారాయణ్, డా.బి.నవ్య, గణేష్ కుమార్, గీతాంజలి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, టీడీపీ జిల్లా ఇంచార్జి తిక్కా రెడ్డి,టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు మైపాడు గేట్ సెంటర్ లో స్మార్ట్ స్ట్రీట్...

- వర్చువల్ గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 30 కంటైనర్లలో 120 దుకాణాలు
- 'ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త' పథకం కింద కేటాయింపు
- సోలార్ విద్యుత్, ఫ్రీ వైఫై, సీసీ కెమెరాల వంటి ఆధునిక సౌకర్యాలు
- రాష్ట్రంలోని ఇతర నగరాలకూ ఈ నమూనాను విస్తరిస్తామన్న మంత్రి నారాయణ



మన గళం డెస్క్ : డ్వాక్రా సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం నెల్లూరు నగరంలో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మైపాడు గేట్ సెంటర్ వద్ద అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన 'స్మార్ట్ స్ట్రీట్'ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తన కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ స్మార్ట్ స్ట్రీట్‌లో భాగంగా 30 ప్రత్యేక కంటైనర్లను ఉపయోగించి మొత్తం 120 దుకాణాలను ఏర్పాటు చేశారు. 'ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త' పథకం కింద ఈ దుకాణాలన్నింటినీ పూర్తిగా డ్వాక్రా సంఘాల మహిళలకే కేటాయించారు. వీటిలో ఫుడ్ స్టాల్స్, నగల దుకాణాలు సహా పలు రకాల వ్యాపారాలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించారు. ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, లబ్ధిదారులైన మహిళలతో వీడియో లింక్ ద్వారా నేరుగా మాట్లాడి వారిలో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. తమకు ఇలాంటి అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## యువజన ఉత్సవాలలో పాల్గొనండి

– జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లా యువజన సంక్షేమ శాఖ,సెట్కూరు ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువజన ఉత్సవాలలో యువత ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. 15-29 లలోపు యువ కళాకారులకు 22.10.2025 వ తేదీన కర్నూలు లోని రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఏడు విభాగలలో జరుతాయాన్నారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి మొదటి స్థానంలో నిలిచిన విజేతలు జాతీయ స్థాయి పోటీలకు పంపుతామన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సెర్టిఫికేట్లు అందజేస్తామని తెలిపారు. సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ పోటీలలో పాల్గొనదలచిన యువతీ యువకులు, కళాకారులు తమ పేరు లేక బృందం పేరును వెబ్ లింక్ హెచ్ టీటీపీఎస్ : // బీఐటీ.ఎల్ వై/కేఎన్ఎల్ డీవైఎఫ్25 ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకోవడానికి వీలుకాని వారు నేరుగా 22.10.2025 ఉదయం 09.00 గంటల లోపు వచ్చి నమోదు చేసుకొనవచ్చునని తెలిపారు. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ 92922 07601 ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఇంటర్ మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి లాలెప్ప, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి శివ రాముడు, సెట్కూరు పర్యవేక్షణ అధికారి శ్యామ్ బాబు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి పొందినప్పుడే దేశాభివృద్ధి



మనగళం, కర్నూలు సిటీ : మహిళలు స్వయం ఉపాధి పొందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్ శ్యామలమ్మ అన్నారు. శనివారం 32 వ వార్డు ముజఫర్ నగర్ లో టీసీ లక్ష్మమ్మ కుట్టు శిక్షణ కేంద్రం దగ్గర ఏర్పాటు చేసిన అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జెండాను మహిళా సంఘం సీనియర్ నాయకులు కే దానమ్మ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్ శ్యామలమ్మ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలన్నీ మహిళలను మేము ఉద్ధరిస్తున్నాం అంటూ ప్రచారం తప్పా చేసిందేమీ లేదని విమర్శించారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి తమ కుటుంబాలని పోషించుకోవడానికి చేయూత ఇవ్వలేదన్నారు. స్వయం ఉపాధి పథకాలు ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి అందేలాగా ప్రభుత్వం ప్రయత్నం చేసినప్పుడే మహిళాల అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ఈనెల 12, 13, 14 తేదీల్లో అనంతపురంలో అఖిలభారత మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, అనేక అంశాలపై మహిళల అభివృద్ధి కోసం చర్చలు జరిపి రాబోయే కాలంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పైన మహిళ సాధికారత కోసం మహిళా సంఘం పోరాటాల నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు ఎస్ శారదమ్మ సువార్త కెవిఎన్ కన్యక కె కుమారి పి సాలమ్మ పద్మ జానకమ్మ సుజాత పర్వీన్ ఆయేషా ధరణి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలుకు వచ్చిన మున్సిపల్ పరిపాలన శాఖ సంచాలకులు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి మున్సిపల్ పరిపాలన శాఖ సంచాలకులు డాక్టర్ పి. సంపత్‌కుమార్ కర్నూలు వచ్చారు. ఈ మేరకు నగరంలోని ఒక హెూటల్ వద్ద ఆయనకు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : తిరుపతిలో ఎంబీయూ విద్యాసంస్థల దోపిడి అరికట్టాలని ఆర్ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ నాయుడు డిమాండ్ చేశారు. విద్యాసంస్థలు అడ్డం పెట్టుకొని విద్యార్థుల తల్లి తండ్రుల దగ్గర కోట్ల రూపాయలు స్వాహా చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలన్నారు. అలాగే ఈ సంస్థకు అధినేతగా ఉన్న మోహన్ బాబుని వెంటనే అరెస్టు చేసి విద్యార్థి తల్లిదండ్రులకు డబ్బు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు.

## టెట్ పరీక్షకు మూడు నెలలు గడువు ఇవ్వాలి

మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ ఇచ్చి రాత పరీక్షకు మూడు నెలలు గడువు ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రెండు రోజుల కిందట అధికారుల తో మాట్లాడుతూ నవంబర్ ఆఖరి వారంలో టేట్ పరీక్షకు సిద్ధం చేయాలని ఆదేశించారన్నారు. చాలామంది నిరుద్యోగులు టెట్టుకు ప్రిపరేషన్ టైం చాలదన్నారు. చాలామంది నిరుద్యోగులు ప్రైవేట్ జాబ్స్ చేసుకుంటూ గడిపే పరిస్థితి ఉందని, నవంబర్ చివరిలో టెట్ పరీక్ష ఉంటుందని చెప్పడంతో నిరుద్యోగులు మానసికంగా ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. టెట్ నోటిఫికేషన్ ఇచ్చి కనీసం మూడు నెలలైనా పరీక్షకు సమయం ఇస్తే నిరుద్యోగులు ప్రిపరేషన్ కావడానికి ఆస్కారం ఉంటుందని కోరారు.

## స్కావెంజర్స్ పెండింగ్ వేతనాలు ఇవ్వాలి




మనగళం, కర్నూలు సిటీ : స్కూల్ స్కావెంజర్స్ కు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు. కార్మిక కర్షక భవన్ నందు యూనియన్ నాయకులు రాజు అధ్యక్షతన స్కూల్ స్కావెంజర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూలు స్కావెంజర్స్ కు పని భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కూళ్లలో రకరకాల పనులు చేయిస్తున్నారని, వారికి జాబ్ చార్ట్ నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వేతనాలు మూడు, నాలుగు నెలలకు ఒకసారి వస్తున్నాయని, నెల నెలా వేతనాలు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కనీస వేతనాలు అమలు చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. సీఐటీయూ యూనివర్సిటీ కమిటీ నగర్ నాయకులు ఏసు మాట్లాడుతూ స్కూల్ స్కావెంజర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. సమావేశంలో స్కూల్ స్కావెంజర్స్ సువార్తమ్మ, బజారమ్మ, పర్వీన్, ఖాజాబీ, ముబీనా తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు
- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మనగళం, కర్నూలు క్రైం : బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. బిట్ కాయిన్లో రూ. 5 వేలు పెట్టుబడి పెడితే మూడు గంటల్లోనే రూ. లక్ష అయ్యింది... వాలంటే కింద ఉన్న స్క్రీన్ షాట్ చూడండి అంటూ కొత్త నంబర్లు లేదా తెలిసిన వ్యక్తుల నంబర్ల నుండి మీకు లింకులు వస్తున్నాయి... జాగ్రత్త అది సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తించండని ఎస్పీ తెలిపారు. ఏమాత్రం ఆలోచించకుండా లింకు తెరిచి పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదని హెచ్చరించారు. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వాటిని నమ్మకూడదన్నారు. ముఖ్యంగా టెలిగ్రామ్ / ఫేస్బుక్ లో డబ్బులు ఇన్వెస్ట్ చేసేదానికి లింక్ వస్తే అసలు క్లిక్ చేయకూడదన్నారు. అలా క్లిక్ చేస్తే సున్నితమైన మీ డేటా వాళ్ల చేతిలోకి వెళ్తుందన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజలకు సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మనగళం, కర్నూలు సిటీ : పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి శనివారం బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. కొత్త కాపు రమాదేవికి రూ. 42,136, తిరుపతి పాపారాయుడు (డెత్) కుటుంబ సభ్యులకు రూ. 46,0505, బైరెడ్డి క్షత్రపతి రెడ్డికి రూ. 79,079 చొప్పున చెక్కులు అందజేశారు. సీఎం చంద్రబాబుతోపాటు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు ఉల్లి రైతుల సదస్సు




మనగళం, కర్నూలు సిటీ : కార్మిక కర్షక భవన్లో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న ఉల్లి రైతుల సదస్సు విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివాంర కార్మిక కర్చుక భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో రామకృష్ణతోపాటు జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి, నాయకులు విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ లో ఉల్లి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. జిల్లాలో 45 వేల ఎకరాలు ఉల్లి పంట సాగు కాగా మార్కెట్ కు తీసుకువచ్చే పరిస్థితి కూడా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్లో కనీసమైన ధర లేకపోవడం సందట్లో సడేమియా అన్నట్టు వ్యాపారస్తులు సిండికేట్ కావడం చేత ధర పూర్తిగా పడిపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ మొదట కింటాలుకు రూ. 1,200 ఇస్తామని చెప్పి తర్వాత ఎకరాకు 20,000 ఇస్తామని రైతులను మోసం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉ ల్లి రైతులకు న్యాయమైన ధర రాబట్టేందుకు వ్యాపారస్తుల సిండికేట్ ను అరికట్టేందుకు ఈజీ గోడౌన్ ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ మేరకు సోమవారం నిర్వహించే ఉల్లి రైతుల సదస్సు కు రైతులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## చెత్త కుప్పల సమస్యను పరిష్కరించాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజల వద్దకు సీపీఎం- ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో భాగంగా శనివారం సీపీఎం బృందం నగరంలోని 36 వార్డ్ పర్యటించింది. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు స్థానికులతో మాట్లాడారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని, చెత్త కుప్పలు తొలగించడం లేదని స్థానికులు సీపీఎం నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నగేష్, నగర నాయకులు శ్యామల, రహ్మాన్ , మద్దిలెట్టి, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో సుందరయ్య నగర్

కర్నూలు నగరం 32వ వార్డు సుందరయ్య నగర్ లో శనివారం సీపీఎం నాయకులు పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం న్యాసిటీ కార్యదర్శివర్గ సభ్యులు కే.సుధాకరప్ప, నగర కమిటీ సభ్యులు హుస్సేన్ బాషా మాట్లాడారు. సుందరయ్య నగర్ ఏరియాలో ప్రజలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు , శ్రీనివాసులు, సురేష్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపాడు గ్రామంలో పర్యటించిన సీపీఎం నాయకులు

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దపాడు గ్రామంలో శనివారం సీపీఎం నాయకులు పర్యటించారు. ఇంటింటికి వెళ్లిన నాయకులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం అస్తవ్యస్థంగా మారిందని సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ గోపీనాథ్, పి నాగరాజు, పి పరశురాముడు, రాము, చిరంజీవి, హుస్సేన్, సంజీవ, మునిస్వామి, నాగేశ్వరరావు, మహేశ్వరి, సుంకులమ్మ, వరాలు, నాగమ్మ , జయమ్మతదితరులు పాల్గొన్నారు.

## లాభాల్లో దేశీయ మార్కెటు

మన గళం, ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 328.72 పాయింట్లు లాభపడి 82,500.82కి చేరుకున్నది. మరో సూచీ నిఫ్టీ కూడా 103.55 పాయింట్లు అందుకొని 25,285.35 వద్ద స్థిరపడింది. దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ 2.16 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు మారుతి సుజుకీ, యాక్సిస్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, బీఈఎల్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, హెచ్‌సీఎల్, మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. మరోవైపు, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటర్స్, ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టపోయాయి.

## విద్యార్థి నాయకులు వినూత్న నిరసన



మనగళం, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు నవోదయ కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం విద్యార్థి సంఘాల నాయకులు వినూత్న నిరసన తెలిపారు. అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుపడుతూ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్ కృష్ణ, శేఖర్, ఆఫ్రిది, రఘు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని ఆరోపించారు. జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని, రేపుమాపు అంటూ కాలయాలపన చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల ప్రాణాలు గాలికి వదిలేసి వారి పనులే చూసుకోవడం సరైనది కాదన్నారు. కనీసం వీటికి పర్మిషన్ ఇచ్చినటువంటి ఎంఈఓ 1ను పైన ఎలాంటి చర్య తీసుకోకపోవడం అంటే బాధాకరమన్నారు. ఇకనైనా విద్యాధికారులు స్పందించి ఎంఈఓ 1 సస్పెండ్ చేసి మౌలిక వసతులు లేని, ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి




మనగళం, కర్నూలు సిటీ : ఆరోగ్యశ్రీ నిధులు 2 వేల 700 కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు ఎగనామం పెట్టడం రాష్ట్ర ప్రభుత్వం దిగుజారుడుతనం ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఈ విషయాలన్నీ వైద్యులు , వైద్యశాల యజమానులు ఎవరికి చెప్పలేక రోడ్లమీద కొచ్చి ఉద్యమాలు చేయలేక నలిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది వైద్యశాల యజమానులు గట్టిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు విడుదల చేయమని అడిగితే కక్ష సాధింపు చర్యలకు పూనుకొని తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నీతి నిజాయితీ మరచి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదన్నారు. తక్షణమే నిధులు విడుదల చేయకపోతే పేషెంట్స్ చావు బ్రతుకుల్లో ఉంటారన్నారు. ఈ రోజుల్లో ఏ వర్గ ప్రజలు కూడా వైద్యం చేయించుకోలేని పరిస్థితి అని, ఇప్పటికైనా ఇలాంటి అత్యవసర పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే నెట్వర్క్ హాస్పిటల్ యాజమాన్యాలకు మద్దతుగా ప్రజలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## కోడుమూరు లో చేనేత కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామార్తి రాజు





మన గళం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కోడుమూరు వారి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కామర్తి రాజు రాష్ట్ర కమిటీ సభ్యులు కే లక్ష్మన్న చేనేత జిల్లా కమిటీ సభ్యులు జిపి వీరన్న బీసీ కాలనీ పర్యటించి గురువారం రోజు కురిసిన భారీ వర్షానికి చేనేత మగ్గాల గుంతల్లోకి నీరు రావడం అలాగే గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎంత ఇబ్బందులు పడుతున్న చేనేత కుటుంబాలు చేనేత మగ్గాలను పరిశీలన చేయడమైనది ఈ సందర్భంగా కామార్తి రాజు మాట్లాడుతూ జిల్లా అధికారులు ఏడి ఆఫీసు నుంచి కోడుమూరు లోని బీసీ కాలనీకి వచ్చి నష్టపోయినచేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ వర్షాల కారణంగా కొంతమంది చేనేత కార్మికులకు లక్ష రూపాయల నుంచి 50.000 వేల 30 వేల వరకు నష్టం వాటిల్లిందని అన్నారు చేనేత కార్మికులు పూరి గుడిసెలో జీవనం సాగిస్తున్నందువల్ల వీరికి ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని చేనేత కార్మికుల కు 200యూనిట్ల ఉచితకరెంటును ఇవ్వాలి పూచికత్తు లేకుండా రెండు లక్షల రూపాయలు బ్యాంకు రుణా లు నేతన్న నేస్తం ద్వారా 36 వేల రూపాయలు 50 సంవత్సరాలకే చేనేత పింఛన్లు 50 సంవత్సరాలు దాటిన అందని పెన్షన కూడా అమలుపరిచి చేనేత కుటుంబాలకు ఆసరాగా ఉండాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామని వారు తెలియజేశారు కోడుమూరు గ్రామంలోని లోతట్టు ప్రాంతమైన బీసీ కాలనీలో భారీ వర్షాల కారణంగా పట్టు నూలు జారీచేనేత చీరలు డ్యామేజ్ అయినయి మగ్గం గుంతలో నీళ్లు చేరి దాదాపుగా రెండు నెలలుగా పనులు లేక నేత నేయడానికి వీలుకాక చేనేత కుటుంబాలు అల్లాడుతున్నాయి ప్రభుత్వం వెంటనే చేనేత కుటుంబాల్ని ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం రాము. బి శేఖర్. కే ఈరన్న. రాఘవేంద్ర. బాబు. రాజశేఖర్. సోమన్న మరియు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర చేనేత అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి కామార్తి రాజును మరియు టిడిపి సీనియర్ నాయకుడు హనుమంతప్పను సన్మానించిన కేడీసీ బృందం



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కోడుమూరు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి కామార్తి రాజును మరియు కోడుమూరు టిడిపి సీనియర్ నాయకులు, కేడీసీ గౌరవ సలహాదారులు అయిన హనుమంతప్ప కు వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తుంచుకొని ప్రభుత్వం మెమెంటో ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కేడీసీ బృందం వారి ఇరువురిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కేడీసీ అధ్యక్షుడు డాక్టర్ షాకీర్ అహ్మద్ మాట్లాడుతూ వారు ఇరువురు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కేడీసీ అధ్యక్షులు డాక్టర్ షాకీర్ అహ్మద్, జనరల్ సెక్రెటరీ బి జయన్న, గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి వ్యవస్థాపకులు రాముడు వార్డ్ మెంబర్ ఉదయ్ ప్రతాపరెడ్డి, సిపిఐ నాయకులు బి రాజు, సిపిఎం నాయకులు గఫూర్ మియా, కేడీసి వైస్ ప్రెసిడెంట్ జయరాం, జాయింట్ సెక్రెటరీ ఉషనప్ప స్వామి, అస్లాం భాష, రమేష్, భాస్కర్, బాబన్న మొదలైన వారు పాల్గొన్నారు.

## బియ్యం దొంగ పేర్నీకి...బుద్ధి చెబుతాం




మనగళం, కర్నూలు సిటీ : బియ్యం దొంగ పేర్నీకి బందరులోనే బుద్ధి చెబుతామని గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. వైసీపీ నాయకుల దోరణి చూస్తే దొంగే... దొంగా అన్నట్లుందని ఎద్దెవా చేశారు. కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట గురుమూర్తి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు శనివారం కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడారు. తిక్కారెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐదేళ్లు అధికారాన్ని అనుభవించిన వైసీపీ నాయకులు రాష్ట్ర ఖజానాను సమూలంగా దోచేశారని విమర్శించారు. కల్తీ మధ్యం, మైనింగ్, ఇసుక భూదందాలు వంటి మాఫియాలతో అక్రమ సంపాదనకు పాల్పడ్డారని, అందుకే రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. ప్రతిపక్షస్థానం లేకుండా చేసినా సిగ్గురాలేదనీ, ఇంకా తెలుగుదేశం పార్టీ నాయకుల పైన అవినీతి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత మతిస్థిమితం కోల్పోయిన వారు ఇంకా కోలుకున్నట్లు లేరనీ అన్నారు. ముఖ్యంగా జగన్ రెడ్డి, పేర్ని నాని ప్రవర్తన చూస్తే నిజమే అనిపిస్తుందన్నారు. పేర్ని నాని బీసీ సామాజికవర్గమునకు చెందిన కొల్లు రవీంద్రపైన తప్పుడు అరోపణలు చేశారన్నారు. బియ్యం దొంగ తన పేరునుండి భార్య పేరు చేర్పించి తప్పించుకున్నాడనీ, ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా అనే గౌరవంతో ఉపేక్షిస్తే ఇప్పుడు బియ్యం దొంగ పేర్ని పోలీస్ స్టేషన్ కు వెళ్లి బి.సి. వర్గానికి చెందిన సి.ఐ. పై దర్భాషలాడడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురు మూర్తి మాట్లాడుతూ పేర్ని నానికి ప్రజలు అధికార మదం దించినప్పటికీ అహంకారం ఇంకా తగ్గినట్లు లేదన్నారు. అడ్డగోలుగా రోడ్డెక్కి రాదాంతం చేయడమేకాకుండా చట్టాన్ని పరిరక్షించే పోలీసులను అవమానించడం సిగ్గుచేటన్నారు. ఒక బీసీ సి.ఐ ని అవమానించేలా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ల అమ్మకాలు..



మన గళం, జీఎస్టీ తగ్గింపు, పండుగ సీజన్ నేపథ్యంలో పెరిగిన డిమాండ్‌తో సెప్టెంబర్ ట్రాక్టర్ల అమ్మకాలు రికార్డులను సృష్టించారు. ట్రాక్టర్, మెకనైజేషన్ అసోసియేషన్ డేటా ప్రకారం.. సెప్టెంబర్‌లో దేశీయ మార్కెట్లో 1.46లక్షల కంటే ఎక్కువ ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. గతంలో అత్యధిక సంఖ్య అక్టోబర్ 2024లో 1,44,675 ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ రేట్లను తగ్గించింది. తాజాగా ట్రాక్టర్లపై జీఎస్టీని 12 శాతం నుంచి కేవలం 5శాతానికి తగ్గించారు. 1,800 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన రోడ్ ట్రాక్టర్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య మొత్తం 7.61 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఇది గత సంవత్సరం ఇదే కాలం కంటే 20 శాతం ఎక్కువ. దీపావళి సీజన్‌లో డిమాండ్ మరింత పెరుగుతుందని, వార్షిక అమ్మకాలు మొదటిసారిగా 10 లక్షల యూనిట్లను దాటవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ సంవత్సరం రుతుపవనాలు సాధారణం కంటే మెరుగ్గా ఉన్నాయి. సెప్టెంబర్ మధ్యకాలం వరకు మొత్తం వర్షపాతం దీర్ఘకాలిక సగటులో 108 శాతం, ఇది పంట ఉత్పత్తిని పెంచుతోంది. భారత్‌లో అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారు మహీంద్రా అండ్ మహీంద్రా (%వీవీ%), సెప్టెంబర్‌లో డీలర్‌షిప్‌లకు సరఫరాలను 50 శాతం పెంచింది. ఎంఅండ్ఎం వ్యవసాయ పరికరాల వ్యాపార అధ్యక్షుడు విజయ్ నక్రా మాట్లాడుతూ.. జీఎస్టీ రేటు తగ్గింపు నవరాత్రి తొమ్మిది రోజుల్లో అమ్మకాల్లో గణనీయమైన పెరుగుదలకు దారి తీసింది. ఎస్కార్ట్స్ కుబోటా అమ్మకాలు సెప్టెంబర్‌లో 49 శాతం పెరిగి 17,800 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది కంపెనీ చరిత్రలో అత్యుత్తమ నెలగా నిలిచింది. సోనాలికా ట్రాక్టర్స్ దాదాపు 27,800 ట్రాక్టర్లను విక్రయించింది. గత సంవత్సరం కంటే దాని అమ్మకాల సంఖ్యను రెట్టింపు చేసింది. ఐసీఆర్ఏ నివేదిక ప్రకారం.. ట్రాక్టర్లపై జీఎస్టీని 5శాతానికి తగ్గించడం వల్ల డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో అదనంగా వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి వచ్చే కొత్త టెర్మ్‌వీ ఉద్గార ప్రమాణాలకు ముందే పరిశ్రమ ముందస్తు కొనుగోళ్లు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నది.

## దీపావళికి ముందు ఈ కారు ధర భారీగా తగ్గింది..



మన గళం, కేంద్రం జీఎస్టీ తగ్గిన తర్వాత కార్ల ధరలు భారీగా తగ్గిన విషయం తెలిందే. అలాగే ఇప్పుడు దీపావళి పండగ వస్తోంది. ఇందులో భాగంగా కార్ల ధరలపై మరింతగా డిస్కౌంట్ అందిస్తున్నాయి కంపెనీలు. ఎర్టిగా మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న లలో ఒకటి. అరీనా రిటైల్ నెట్‌వర్క్ ద్వారా విక్రయిస్తున్న మారుతి సుజుకి ఎర్టిగా గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ పెరుగుతున్న విభాగంలోకి వస్తుంది. సెప్టెంబర్ 22 నుండి భారతదేశం అంతటా అమల్లోకి వచ్చిన కొత్త %+టూ% కింద పన్ను మార్పుల తర్వాత మారుతి సుజుకి ధరలను తగ్గించింది . ఈ %+టూ% తగ్గింపుతో మారుతి సుజుకి ఎర్టిగా అన్ని వేరియంట్‌లు రూ. 47,000 వరకు చౌకగా మారాయి.

మారుతి సుజుకి ఎర్టిగా ధర:

మారుతి సుజుకి ఎర్టిగా ధరలను వేరియంట్లను బట్టి రూ.32,000 నుండి రూ. 47,000 వరకు తగ్గించారు. ఇది మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ ఎంపికలలో లభిస్తుంది. మారుతి సుజుకి ఎర్టిగా ఇప్పుడు రూ.8.80 లక్షల ( ఎక్స్-షోరూమ్ ) ప్రారంభ ధరకు వస్తుంది. ఇది తగ్గింపుకు ముందు రూ. 9.12 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ) ఉండేది. మారుతి సుజుకి ఎర్టిగా టాప్ ఎండ్ ధర ఇప్పుడు రూ.12.94 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ). ఇది మునుపటి టాప్-ఎండ్ ధర రూ.13.41 లక్షల ( ఎక్స్-షోరూమ్ ) నుండి పెరిగింది.

ఆదివారం
12 - 10 - 2025
మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# సంపాదకీయం

తెలంగాణ ఎన్నికలపై పెరుగుతున్న విశ్వాస సంక్షోభం
- ఎన్నికలు వాయిదా కాదు, విశ్వాసం వక్రీకరణ
- ప్రభుత్వం, హైకోర్టు మధ్య నడుస్తున్న అసలు పోరు
- అధికారాల తగాదా మధ్య మర్చిపోతున్న ప్రధాన సత్యం
- వ్యవస్థలు ఢీకొంటున్నాయి కానీ ప్రజాస్వామ్యం నిశ్శబ్దంగా చూస్తోంది
- న్యాయ వాదనలు, రాజకీయ వాదనలు
- మధ్యలో నిలిచిన ప్రజల అధికారం

తెలంగాణ రాజకీయ వాతావరణంలో ప్రభుత్వం మరియు హైకోర్టు మధ్య ఎన్నికల నిర్వహణపై జరుగుతున్న వాదోపవాదాలు ప్రజాస్వామ్య గౌరవంపై ఒక గంభీరమైన చర్చను తెరపైకి తెచ్చాయి. ఎన్నికలు ఒక సాధారణ పరిపాలనా ప్రక్రియ కాదు. అవి ప్రజల విశ్వాసానికి ప్రతిబింబం. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు అయితే, ఆ హక్కును అమలు చేసేందుకు ఎన్నికల కమిషన్ నుంచి పరిపాలన వరకు ప్రతి వ్యవస్థ జాగ్రత్తగా పనిచేయాల్సిన బాధ్యత ఉంటుంది. కానీ ఇప్పుడు పరిస్థితి అలాకాక వేరే దిశగా సాగుతున్నట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం వివిధ పరిపాలనా కారణాలు చెబుతూ ఎన్నికల ప్రక్రియను వాయిదా వేసే అవకాశాలపై చర్చ సాగిస్తుంటే, హైకోర్టు మాత్రం ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేయడం రాజ్యాంగ పరమైన విలువలకు వ్యతిరేకమని గట్టిగా హెచ్చరిస్తోంది. ఈ రెండు వర్గాల మధ్య నిలిచేది నిజానికి అధికార పోరు కాదు. అది ప్రజా అధికారాన్ని ఎవరు గౌరవిస్తారనే ప్రశ్న. ప్రభుత్వం విధానాలు రూపొందించగలదు, అమలు చేసగలదు. కానీ ప్రజాస్వామ్యంలో అత్యున్నత అధికారం ప్రజలదే. ప్రజలు ఓటు ద్వారా అధికారాన్ని అందజేస్తారు, తిరిగి తీసుకునే సామర్థ్యమూ వారికి ఉంది. అలాంటి సందర్భంలో ఎన్నికలను సకాలంలో నిర్వహించకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే చర్యగా భావించాల్సి వస్తోంది.

హైకోర్టు పాత్రను కొందరు జోక్యంగా చూస్తున్నారు. కానీ న్యాయ వ్యవస్థ యొక్క అసలు ధర్మం, ప్రజల హక్కులను కాపాడటం. ఎన్నికలు జరగకపోతే ప్రజల ఓటు హక్కు నిలిపివేయబడినట్టే. ప్రభుత్వం ఏదైనా పరిపాలనా కారణం చెబితే అది సరిపోదు. ప్రజాస్వామ్య విలువల కోసం పనిచేసే ప్రభుత్వానికి ఎన్నికల నిర్వహణ ఆలస్యం చేయాలని చెప్పే హక్కు లేదు. వ్యవస్థలు స్వతంత్రంగా ఉండాలి. ఎన్నికల కమిషన్ నిజంగా స్వతంత్రంగా ఉన్నదా అన్న ప్రశ్న కూడా ఈ సందర్భంలో ముందుకు వచ్చింది. రాజకీయ ఒత్తిడి లేకుండా ఒక వ్యవస్థ తన విధిని నిర్వర్తించగలదా లేదా అన్నది ఈ సంఘటనల ద్వారా వెలుగులోకి వస్తోంది.

ఎన్నికలు ఆలస్యం అయితే కోర్టు చెప్పినట్టుగా అది కేవలం ఒక తేదీ మార్పు కాదు. అది రాజ్యాంగ విలువల పట్ల నిర్లక్ష్యం. ప్రజల ఓటు హక్కును మోయటానికి అర్హత ఉన్న ప్రతి ప్రభుత్వానికి ఎన్నికలను వేళలో నిర్వహించే బాధ్యత ఉంది. ప్రజాస్వామ్యంలో శక్తి కేంద్రం ప్రభుత్వ భవనం కాదు, పోలింగ్ బూత్. బూత్ దగ్గర క్యూలో నిలబడ్డ ఓ సాధారణ ఓటరు చేతిలోనే అత్యున్నత రాజకీయ శక్తి ఉంటుంది. అటువంటి పవిత్ర ప్రక్రియపై ఈ రాజకీయ మరియు చట్టపరమైన యుద్ధం సాగుతుంటే, ఆ పోరాటం ఎవరికి గెలుస్తుందనే దానికన్నా ప్రజాస్వామ్యం గెలవాలనే ఆశ ఎక్కువగా ఉండాలి.

ఈ రోజు హైకోర్టు ప్రభుత్వం మధ్య మాటల ఘర్షణ జరుగుతోంది. రేపు అది ప్రజల నమ్మకం మీద ప్రభావం చూపనివ్వకూడదు. ఎందుకంటే ఎన్నికలు పాలకుల భవిష్యత్తు నిర్ణయించవు, ప్రజల విశ్వాసానికి దారితీయే దిక్సూచి. ఆ విశ్వాసాన్ని కాపాడటానికి తేదీలు కాక విలువలు ముఖ్యం. ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను ఒక పరిపాలనా కార్యక్రమంగా మాత్రమే చూడటం పెద్ద తప్పు. ఎన్నికలు అన్నది ఫైల్స్ కదిలించటం, సమావేశాలు పెట్టటం, బడ్జెట్ మంజూరు చేయటం అనే లెక్కల ప్రక్రియ కాదు. అది ప్రజలలో న్యాయం, సమానత్వం, భాగస్వామ్యం అనే విలువల్ని రుజువు చేసే క్షణం. ఒక చిన్న గ్రామంలోని సాధారణ ఓటరు నుంచి నగరంలో నివసించే చదువుకున్న పౌరుడు వరకు అందరూ ఒకే క్యూలో నిలబడి ఓటు వేయడమే ప్రజాస్వామ్య మహిమ. అలాంటి పవిత్ర కార్యక్రమానికి ఆలస్యం అనే మచ్చ పడితే ప్రజల హృదయంలో "వ్యవస్థ నమ్మదగ్గదా?" అనే సందేహం మొదలవుతుంది. ఒకసారి ఆ సందేహం జనాల్లో పెరిగితే, ప్రభుత్వం ఎంత మంచి పనులు చేసినా ఆ విశ్వాసాన్ని తిరిగి పొందటం చాలా కష్టం. అందుకే హైకోర్టు "తేదీలు ముఖ్యమేమీ కాదు" అనే భావనను తిరస్కరిస్తోంది. వారి దృష్టిలో, ఎన్నికలు ఆలస్యం కావటం అంటే ప్రజాస్వామ్య హృదయం ఒక క్షణం ఆగినట్టేనని స్పష్టం చేస్తోంది. ఈ సంఘటన ప్రజాస్వామ్యం ఒక పుస్తక నియమాలు కాదు, అది ప్రజల జాగృతి మీద జీవించే భావన అని గుర్తు చేస్తున్నది. హైకోర్టు లేదా ప్రభుత్వం పోరాడుతున్నాయనే డ్రామా బయట కనిపించినా, లోతులో అసలు యుద్ధం ప్రజల హక్కు మరియు అధికారం మధ్యే జరుగుతోంది. ప్రభుత్వాలు మారవచ్చు, కేసులు మారవచ్చు, కానీ ప్రజాస్వామ్య నమ్మకం నిలబడాలి. ప్రతి సారి ఓటరు బూత్‌కి వెళ్లే రోజున, అతని చేతిలో ఒక కాగితం కాదు ు అధికారం ఉంటుంది. ఆ అధికారాన్ని ఆలస్యంతో, చట్టపరమైన తగాదాల పేరిట అడ్డుకునే ప్రయత్నం ఏ రూపంలో వచ్చినా అది ప్రజల హక్కుల మీద దాడిగానే మిగులుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు గెలవటమో, కోర్టులు గెలవటమో కాదు ు ప్రజాస్వామ్యం గెలవాలని కోరుకోవటం మనలాంటివారి నిజ శ్రద్ధ కావాలి.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమించాలి



మనగళం, ఎమ్మిగనూరు : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే గఫూర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు పట్టణం లోని తేరు బజారు లో సీపీఎం కార్యాలయం ప్రారంభోత్సవానికి గఫూర్ ముఖ్యఅతిథిగా గఫూర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆఫీసుకు స్థానిక నాయకులు వాల్ వాచ్ అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు కార్యదర్శి గోవిందు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అడ్వకేట్ అడ్డాకుల తిమ్మప్ప, డీవైఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్, సీఐటీయూ నాయకులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

## టాటా సన్స్ లిస్టింగ్ జరగాల్సిందే




మన గళం, న్యూఢిల్లీ: టాటా ట్రస్ట్స్ బోర్డు మీటింగ్ వాడి వేడిగా జరిగినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో టాటా గ్రూప్ కంపెనీల మాతృ సంస్థ టాటా సన్స్ షేర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాల్సిందేనని షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పీ) గ్రూప్ పట్టుబట్టింది. దీనికి సంబంధించి ఎస్‌పీ గ్రూప్ చైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ ఒక ప్రకటన విడుదల చేశారు. షేర్లను లిస్ట్ చేస్తేనే టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉన్న టాటా ట్రస్ట్స్ ట్రస్టీల ఇంటి పోరుకు తెరపడి, కంపెనీ నిర్వహణలో పూర్తి పారదర్శకత ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. టాటా సన్స్ ఈక్విటీలో ఎస్‌పీ గ్రూప్ 18.37 శాతం వాటాతో అతిపెద్ద వాటాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో ఎస్‌పీ మిస్త్రీ చేసిన ప్రకటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆర్‌బీఐ ఆదేశించినా గత నెలాఖరులోగా టాటా సన్స్ కంపెనీ షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయించలేక పోవడంపైనా మిస్త్రీ ఈ సమావేశంలో ట్రస్టీలను నిలదీసినట్టు సమాచారం. ఇప్పటికైనా వీలైనంత త్వరగా టాటా సన్స్ లిస్టింగ్ పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ చర్య టాటా గ్రూప్ లిస్టెడ్ కంపెనీల్లో వాటాలు ఉన్న 1.2 కోట్ల మంది వాటాదారులకూ మేలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. టాటా ట్రస్ట్స్ ట్రస్టీల ఇంటిపోరుతో చైర్మన్ నోయెల్ టాటా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్ కూడా ఇటీవల జరిగిన భేటీలో టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటా, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌లను నిలదీసినట్టు సమాచారం. ఈ ఇంటిపోరు ముదిరితే దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానంలో ఉన్న టాటా గ్రూప్ కంపెనీల పనితీరుపైనా ప్రభావం పడుతుందని ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.

## సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలి



మనగళం, కార్పొరేషన్ : కర్నూలు నగరంలోని ఒకటవ వార్డు క్వార్టర్స్ లో సీసీ రోడ్లు వేయాలని, కాలువలు నిర్మించాలని సీపీఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు, యస్ ఎం డి షరీఫ్ , మద్దిలేటీ, షేక్ క్షావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం నాయకులు వార్డులో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. రోడ్లు లేనందున చాలా ఇబ్బంది పడుతున్నామని స్థానికులు సీపీఎం నాయకులకు వివరించారు. సమస్యలను అధికారులు పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడుతామని నాయకులు హెచ్చరించారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దాడి హేయం




మనగళం, నంద్యాల : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సుప్రీంకోర్టులో న్యాయవాది బూటు తో దాడి చేయడం హేయమని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని నంద్యాల మజిలీస్ ఉలేమా అయ్మా, ఇమాముల సంఘం నంద్యాల జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్జద్ బాషా సిద్ధికి, నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా ఇమాముల సంఘంజిల్లా అధ్యక్షులు అంజద్ బాషా సిద్ధికి మాట్లాడుతూ ఈ దాడిని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. నిందితుడిపై వైఖరిని ఖండిస్తూ అతనిపై సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి కఠినంగా శిక్షించాలని కోరారు.

## టీటీకే ప్రెస్టీజ్ ఎమిరిటస్ చైర్మన్ టీటీ జగన్నాథన్ కన్నుమూత

మన గళం, న్యూఢిల్లీ: కిచెన్ మొఘల్‌గా సుప్రసిద్ధుడైన టీటీకే ప్రెస్టీజ్ ఎమిరిటస్ చైర్మన్ టీటీ జగన్నాథన్ శుక్రవారం బెంగళూరులో తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 77 సంవత్సరాలు. ఆయన చెన్నై ఐఐటీ గోల్డ్ మెడలిస్ట్ కావడమే కాకుండా కార్నెల్ యూనివర్శిటీ డాక్టరేట్ కూడా పొందారు. గత 50 సంవత్సరాలుగా ఆయన తన తాత, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి టీటీ కృష్ణమాచారి స్థాపించిన టీటీకే ప్రెస్టిజ్ కంపెనీ బోర్డులో ఉన్నారు. 1975లో టీటీకే ప్రెస్టిజ్ ఎండీగా బాధ్యతలు చేపట్టిన జగన్నాథన్ 2000 సంవత్సరం వరకు అదే పదవిలో కొనసాగారు. ఆ తర్వాత 2019 వరకు ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉన్నారు. అనంతరం నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/చైర్మన్‌గా కొనసాగారు. ఈ ఏడాది మార్చి 25న చైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దివాలా దశలో ఉన్న టీటీకే ప్రెస్టిజ్ కంపెనీని బిలియన్ డాలర్ కంపెనీగా తీర్చిదిద్దటంలో జగన్నాథన్ కీలక పాత్ర పోషించారు. ఆయన సారథ్యంలో కంపెనీ విభిన్న ఉత్పత్తులను మార్కెట్లోకి ప్రవేశపెట్టడం ద్వారా చిన్న గృహోపకరణాల విభాగంలో అగ్రగామిగా నిలిచింది.

## గోల్డ్ లోన్ మార్కెట్ దూకుడు..

మన గళం, న్యూఢిల్లీ : దేశంలో సంఘటిత గోల్డ్ లోన్ మార్కెట్ వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు పోటీగా ఇప్పుడు బ్యాంకులు గోల్డ్ లోన్లను మంజూరు చేస్తున్నాయని ఇక్రా చెప్తున్నది. ఈ క్రమంలోనే 2026 మార్చి ఆఖరునాటికి భారతీయ ఆర్గనైజ్డ్ గోల్డ్ లోన్ మార్కెట్ వాల్యూ రూ.15 లక్షల కోట్లను తాకగలదని పేర్కొన్నది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ మార్కును అందుకోవాలంటే 2027 మార్చిదాకా సమయం పడుతుందని ఇక్రా అంచనా వేసింది. అయితే ఏడాదిలోనే ఆ అంచనాను ఏడాది తగ్గించడం గమనార్హం. ఇక 2027 మార్చికల్లా మార్కెట్ విలువ రూ.18 లక్షల కోట్లకు వెళ్లవచ్చని ఇప్పుడు అంటున్నది. ఈ ఏడాది మార్చి చివరినాటికి గోల్డ్ లోన్లకు సంబంధించి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.11.8 లక్షల కోట్లుగా ఉన్నది.

కిలో వెండి రూ.1,71,500

వెండి ధర శుక్రవారం ఒక్కరోజే కిలో రూ.8,500 ఎగబాకింది. ఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,71,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్, దేశీయంగా సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమల నుంచి ఆదరణ పెరగడం.. రేట్లను ఎగదోస్తున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఈ క్రమంలోనే గత 3 రోజుల్లోనే కిలో ధర రూ.17,500 పెరిగినట్టు గుర్తుచేస్తున్నది. మరోవైపు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.600 దిగి రూ.1,26,000 పలికింది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రూ.440 తగ్గి రూ.1,23,710గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.400 దిగి రూ.1,13,400గా నమోదైంది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 16.61 డాలర్లు ఎగసి 3,992.80 డాలర్లుగా ఉన్నది. ఔన్స్ సిల్వర్ 50.01 డాలర్లు పలికింది.

ధరల్ని ఎగదోస్తున్న పాలిటిక్స్

ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు..



రోజురోజుకూ బంగారం ధరల్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఇన్నాళ్లూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే అనుకుంటే.. జపాన్, బ్రిటన్ రాజకీయ నాయకులు సనే తకైచి, నిగెల్ ఫారెగ్ తదితరులూ గోల్డ్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నారు. దేశ అప్పులు, వడ్డీరేట్లు, జీడీపీ అంశాల్లో వారి ఆలోచనలు.. ఆ దేశాల సెంట్రల్ బ్యాంకులనూ ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఏ దేశ ఆర్థిక వ్యవస్థల్లోనైనా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్‌ల పాత్ర కీలకం అన్న విషయం తెలిసిందే. దేశ రాజకీయ, ఆర్థిక అంశాలు సెంట్రల్ బ్యాంక్‌ల నిర్ణయాలను తప్పక ప్రభావితం చేస్తాయి. వడ్డీరేట్లు సహా ఇతర ద్రవ్యపరమైన నిర్ణయాల్లో ఈ ప్రభావాన్ని ప్రస్ఫుటంగా చూడవచ్చు. ఈ క్రమంలో రాబోయే రాజకీయ మార్పులు.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యవిధానాలను, బాండ్-స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువల్ని అస్థిరపర్చే వీలుందన్న అంచనాలతో పసిడి ధరలు దూసుకుపోతున్నాయి. జపాన్‌లో సనే తకైచీ.. ఆ దేశ రాజకీయాల్లో కీలకం కాబోతున్నారన్న వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం తొలిసారి 4 వేల డాలర్లు పలకడం గమనార్హం. పరిస్థితులు ఇలాగే ఉంటే ధరలు ఇంకా పెరుగుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# మహిళల్లో ఆ సమస్యలను నివారించే సూపర్ ఫుడ్..



మన గళం, నేటి కాలంలో చాలా మంది మహిళలు సంతానలేమి సమస్యలతో బాధపడుతున్నారు. అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారం, ధూమపానం, మద్యపానం, ఒత్తిడి, హార్మోన్ల మార్పులు దీనికి ముఖ్య కారణాలు.అంతేకాకుండా సిస్టలు, థైరాయిడ్ వంటి అనేక సమస్యలు కూడా మహిళల గర్భధారణకు ఆటంకంగా మారుతున్నాయి. ప్రెగ్నెన్సీ సమస్యను తగ్గించుకోవాలంటే ధూమపానం, మద్యపానం మానేయడంతోపాటు ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవాలి. ఈ విధమైన జీవనశైలి మార్పులు గర్భధారణ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి.ప్రముఖ పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మహిళల్లో గర్భధారణ సమస్యలను నివారించడానికి ఆహారంతో పాటు జీవనశైలిలో మార్పులు చాలా ముఖ్యమైనవి. ప్రధానంగా ఆహారంలో 4 సూపర్‌ఫుడ్‌లను చేర్చుకోవాలి. ఇవి హార్మోన్లను మార్చడం ద్వారా సంతానోత్పత్తిని పెంచడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. అరటిపండు సహజంగా సంతానోత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇందులో విటమిన్ –6 ఉంటుంది. ఇది హార్మోన్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఈ పండు పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రభావవంతంగా ఉంటుంది. అలాగే చర్మ సంరక్షణకు మాత్రమే కాకుండా కుంకుమపువ్వు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదంలో కుంకుమ పువ్వుకు చాలా ప్రాముఖ్యత ఉంది. జాఫ్రిన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వంధ్యత్వాన్ని నివారిస్తుంది. సంతానోత్పత్తిని పెంచుతుంది.ఆయుర్వేదంలో నెయ్యికి చాలా ప్రాముఖ్యత ఉంది. వివిధ శారీరక సమస్యలకు చికిత్స చేయడానికి నెయ్యి మూలికా ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి సంతానలేమిని నివారించడానికి ఆహారంలో నెయ్యిని చేర్చుకోవాలి. జీడిపప్పు, బాదం, పిస్తాలు గర్భాశయ సమస్యలను నయం చేయడంలో, సంతానలేమిని నివారించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ డ్రై ఫ్రూట్స్ రోజువారీ ఆహారంలో తప్పక చేర్చుకోవాలి.

# కిడ్నీలు డామేజ్ అవ్వకుండా ఉండాలంటే..?



మన గళం, మన శరీరంలో ఉండే ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు కూడా ఒకటి. ఎందుకంటే కిడ్నీ అనేది మన శరీరంలోని వ్యర్థాలను ఫిల్టర్ చేయడం ద్వారా శరీరాన్ని ఎంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే కిడ్నీలో సమస్య వస్తే మాత్రం శరీరం మొత్తం కూడా కుప్పకూలిపోవడం ఖాయం.ఈ రోజుల్లో చాలా మంది కూడా కిడ్నీ స్టోన్ సమస్యలతో బాధపడుతున్నారు.అయితే ఈ కిడ్నీలో రాళ్లు ఏ వయసులోనైనా ఈజీగా రావచ్చు. అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారం ఇంకా తక్కువ నీరు తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. నీరు ఎక్కువగా తాగితే కిడ్నీలు ఎప్పటికప్పుడు ఫిల్టర్ అవుతూ ఉంటాయి. అలాగే కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తింటున్నారో, ఏం తాగుతారో ఖచ్చితంగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. కిడ్నీలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. ఆ ఆహారాలు గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.ఎక్కువగా టీ లేదా కాఫీ తాగడం ఆరోగ్యానికి అసలు ఏమాత్రం మంచిది కాదు. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల దాకా కాఫీ తాగడం మంచిది. కానీ, ఎక్కువ మొత్తంలో కాఫీ లేదా టీ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంది. అలాగే ఉప్పు సాధారణంగా ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల రక్తహీనత, అధిక రక్తపోటు సమస్యలు వస్తాయి. అంతేకాకుండా, కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి కూడా కారణం అవుతాయి.ప్రస్తుత కాలంలో చాలా మంది కూడా ఎక్కువగా ఫాస్ట్ ఫుడ్ వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా వేయించిన ఆహారాన్ని తినడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఇవి కిడ్నీలో రాళ్లకు కూడా కారణమవుతాయి. కాబట్టి వేయించిన ఫాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే రూట్ వెజిటేబుల్స్ ఎక్కువగా తినకూడదు. వీటిల్లో అధిక మొత్తంలో ఆక్సలేట్‌లను కలిగి ఉంటాయి. ఇవి మూత్రపిండాల్లో రాళ్లను ఏర్పరుస్తాయి.

# గురక వేధిస్తుందా.?



మన గళం, గురక.. చాలా మందిని వేధించే సాధారణ సమస్య. చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొనే ఉంటారు. గురక సాధారణంగానే భావించినా ఇతర అనారోగ్య సమస్యలకు సైతం దారి తీస్తుందని వైద్యులు చెబుతూనే ఉన్నారు.ఈ క్రమంలోనే తాజాగా గురక మూర్ఛకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మూర్ఛ అనేది పుట్టుకతోనే వస్తుంది. అయితే గురక ఉన్న వారికి కూడా భవిష్యత్తులో మూర్ఛ వచ్చే అవకాశాలు ఉంటాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది.మూర్ఛ రావడానికి పక్షవాతం, అధిక రక్తపోటు, మెదడులో కణితి వంటి రకరకాల అంశాలతో పాటు గురక కూడా ఒక కారణమని పరిశోధకులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా 60 ఏళ్ల తర్వాత మూర్ఛ రావడానికి కారణమని అంటున్నారు. నిద్ర పోతున్నప్పుడు కాసేపు శ్వాస ఆడకపోవటం (స్లీప్ అప్నియా), రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గటానికీ సంబంధం ఉంటున్నట్టు తేలింది.కొందరిలో నిద్రపోతున్న సమయంలో గొంతు వెనకాల భాగం వదులై శ్వాస మార్గానికి అడ్డుతగులుతుంది. ఈ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుతుంది. రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గడంతో ఉక్కిరిబిక్కిరై బిగ్గరగా గురక పెడుతూ తిరిగి శ్వాస తీసుకుంటుంటారు. ఇదంతా మనకు తెలియకుండానే జరుగుతుంది. ఈ ప్రక్రియ పలు రకాల సమస్యలకు దారి తీస్తుంది. అందులో వృద్ధాప్యంలో మూర్ఛ రావడం కూడా ఒకటని నిపుణులు చెబుతున్నారు. నిద్రపోతున్న సమయంలో శ్వాసలో ఇబ్బందులు తలెత్తే వారికి మూర్ఛ వచ్చే అవకావాలు రెండింతలు పెరిగే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. దీర్ఘకాలంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడడం, ఆక్సిజన్ శాతం తగ్గడంతో మెదడులో మార్పులు తలెత్తే అవకాశముందని, మూర్ఛ రావడానికి ఇదే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందుకే గురక సమస్య వేధిస్తుంటే అందుకు సంబంధించి జాగ్రత్త పడాలని సూచిస్తున్నాం.

# రాత్రుళ్లు అన్నం బదులుగా చపాతీలు తింటున్నారా.?



మన గళం,ఈ మధ్యకాలంలో చాలామంది యువతకు ఊబకాయం పెద్ద తలనొప్పిగా మారింది. దానికోసం తమ బరువును కంట్రోల్ చేయాలని శతవిధాల తాపత్రయపడుతుంటారు. అందుకోసం రాత్రిపూట అన్నం మానేసి మరీ చపాతీలు తినడం మొదలుపెడుతుంటారు.అయితే ఇలా ఉన్నఫలంగా వైట్ రైస్ బదులు రాత్రుళ్లు చపాతీలు తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనే క్రమంలో ఒక పూట పూర్తిగా రైస్ మానేసేకంటే.. అన్నం తక్కువ తిని.. చపాతీలు ఎక్కువ తీసుకోవడం బెటర్ అని డాక్టర్ల సూచన. అలాగే రాత్రుళ్లు వేడివేడి చపాతీలు తినే బదులు నిల్వ ఉన్న చపాతీలు తినడం ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుందన్నారు డాక్టర్లు. అప్పుడే వేడిగా వచ్చే చపాతీల్లో నూనె కంటెంట్ ఎక్కువ ఉంటుందని.. అలా కాకుండా నిల్వ ఉండే చపాతీలు, రోటీల్లో పోషకాలు ఎక్కువ ఉండటం వల్ల.. అవి తింటే బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు తగ్గిపోతాయన్నది వైద్యుల వాదన. అలాగే రక్తహీనతతో బాధపడుతున్నవారు కూడా చపాతీలు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందోచ్చునని అంటున్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# ఇది తింటే రక్తం పలుచుగా అవుతుంది.

మన గళం,ఈ మధ్య చిన్న వయసులోనే గుండె జబ్బులు వస్తున్నాయ్.. తక్కువ ఏజ్‌లోనే బీపీ సమస్యలు వెంటాడుతున్నాయ్. ఈ కారణాలతో రక్తం చిక్కబడుతోంది. ఆ రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతుంది.దీంతో రక్త ప్రసరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్తం పలుచగా ఉంటేనే.. గుండె పంప్ చేసేందుకు ఈజీ అవుతుంది. అందుకే ఈ మధ్య కాలంలో కొంతమంది సమస్యలు ఉన్నా, లేకపోయినా రక్తాన్ని పలుచన చేసే మెడిసిన్ వాడుతున్నారు. గుండె సమస్యలు, హైబీపీ వంటి సమస్యలు ఉన్నవారు.. ఇవి ఒకసారి మొదలెడితే లైఫ్ లాంగ్ వాడాల్సి ఉంటుంది. మీ లైఫ్ స్టైల్ మార్చుకోకపోతే.. జీవితం కాలం ఈ మెడిసిన్ వాడాల్సి ఉంటుంది. ప్రధానంగా తక్కువ నీరు తాగడం, ఎక్కువ ఉప్పు వినియోగం.. నూనె, నెయ్యి లాంటివి ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తం చిక్కగా అవుతుంది. ఆయిల్ లేకుండా, ఉప్పు లేకుండా.. రా ఫుడ్ ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తం పలుచగా అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్, ఈవెనింగ్ ఎక్కువ ఉడకని ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ.. మధ్యాహ్నం ఉడికిన ఫుడ్ తిన్నా అందులో ఉప్పు లేకుండా చూసుకుంటే రక్తం చిక్కబడటం ఆగుతుందని చెబుతున్నారు. ఇలా ఫాలో అయితే నెలా, రెండు నెలల తర్వాత మెడిసిన్ మానిసేనా ఇబ్బంది ఉండదని ప్రకృతి వైద్యులు మంతెన చెబుతున్నారు. ఎప్పుడైనా పండక్కి, పబ్బానికి ఉప్పు ఉన్న ఆహారం తింటే పర్లేదు కానీ.. రోజూ ఉప్పు తగినంత వేసిన ఆహారం తింటే తిప్పలు తప్పవంటున్నారు. మనిషి ఆరోగ్య వ్యవస్థను పాడు చేయడానికి ఉప్పే ప్రధాన కారణమని ఆయన అంటున్నారు. మనం తినే ఆహారమే మన హెల్త్‌ను డిపెండ్ చేస్తుందని చెబుతున్నారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## ఫ్లాప్‌ల మధ్య ఒక్క హీరోయిన్ సెంసేషన్!"

మన గళం,సినిమా: ప్రస్తుతం ఓ హీరోయిన్ త్రోబ్యాక్ ఫోటో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అప్పట్లో బొద్దుగా కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు మాత్రం సన్నజాజి తీగల మారిపోయింది. తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. కానీ మలయాళంలో ఆమె నటించిన ఒక్క మూవీ భారీ విజయాన్ని అందుకుంది. దీంతో ఇప్పుడు ఏ స్టార్ హీరో సాధించలేని రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరంటే.. దక్షిణాది సినీప్రియులకు ఇష్టమైన హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో మలయాళీ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయ్యింది. అక్కడ బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె నటించిన సినిమా ఏకంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. పైన ఫోటోలో కనిపిస్తున్న ఈ అమ్మడు.. కీర్తి సురేష్ బెస్ట్ ఫ్రెండ్. అలాగే స్టార్ హీరోలతో సినిమాలు చేసిన హీరోయిన్. ఆమె మరెవరో కాదు.. కేరళ కుట్టి కళ్యాణి ప్రియదర్శన్. డైరెక్టర్ ప్రియదర్శన్, ఒకప్పటి హీరోయిన్ లిస్సీ దంపతుల కుమార్తె. ప్రస్తుతం మలయాళంలో అనేక హిట్స్ అందుకున్న ముద్దుగుమ్మ కళ్యాణి. ఇటీవల మలయాళంలో కళ్యాణి నటించిన లోక చాప్టర్ 1, చంద్రాయం ఓడుం కుతిరాయుం చాదుం కుతిరాయుం చిత్రాలు విడుదలయ్యాయి. ఇందులో లోక మూవీ రూ.300 కోట్ల క్లబ్ లోకి చేరింది. 2017లో అక్కినేని అఖిల్ నటించిన హలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది. కానీ అందంతో కట్టిపడేసింది కళ్యాణి. ఆర్కిటెక్చరల్ డిజైన్ చదివిన కళ్యాణి, నటనలోకి రాకముందు చిత్ర పరిశ్రమలో పనిచేసింది. విక్రమ్ 'ఇరుముగన్' , హృతిక్ రోషన్ 'క్రిష్ 3' చిత్రాలలో కళ్యాణి ఆర్ట్ డైరెక్టర్ అసిస్టెంట్‌గా పనిచేసింది. మలయాళంలో 'వరణే అవశ్యముండ్' సినిమాతో అరంగేట్రం చేసింది. మరక్కర్ అరబికడలింటే సింహం, బ్రో డాడీ, హృదయం, తల్లుమల వంటి చిత్రాలతో పాపులర్ అయ్యింది.

## అడ్వెంచర్ రోల్స్ కావాలంటున్న తమన్నా



మన గళం,సినిమా తెలుగు టూ తమిళం వయా హిందీ అన్నట్లు ఉంటుంది ఈమె కెరీర్. అన్నిచోట్లా జెండా పాతేసారు. 20 ఏళ్లుగా సినిమాలు చేస్తూనే ఉన్నారు. తాజాగా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్ అయిపోయారు మిల్కీ బ్యూటీ. ముఖ్యంగా బాలీవుడ్‌లో తమన్నాకు డిమాండ్ మామూలుగా లేదిప్పుడు. ఓవైపు హీరోయిన్‌గా నటిస్తూనే.. మరోవైపు స్పెషల్ సాంగ్స్ చేయడం తమన్నా స్పెషల్. అంతేకాదు.. తమన్నా తమ సినిమాలో చిందేస్తే సినిమా హిట్ అని నమ్ముతుంటారు మేకర్స్. రైడ్ 2, స్త్రీ 2 ఇలా చాలా వరకు తమన్నా స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చిన సినిమాలు కాసులు కురిపించడంతో ఈ సెంటిమెంట్ మరింత బలపడింది. ఇన్నేళ్ల కెరీర్‌లో ఎన్నో సినిమాలు చేసారు తమన్నా.. ఇప్పుడు వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నారు. యాక్షన్, కామెడీ, హిస్టారికల్, హార్రర్.. అన్ని జోనర్స్ ఆల్‌మోస్ట్ టచ్ చేసారు మిల్కీ బ్యూటీ. ఇన్ని చేసిన తనకు అడ్వంచరస్ రోల్ చేయాలనే కోరిక మాత్రం అలాగే ఉండిపోయిందంటున్నారు ఈ సీనియర్ హీరోయిన్. ఇప్పటి వరకు ఆ రోల్ తనకెవరూ ఆఫర్ చేయలేదన్నారు ఈమె. ఇండియన్ సినిమాలో హీరోయిన్లతో అడ్వంచరస్ రోల్స్ ఎవరూ పెద్దగా ఎక్స్‌ప్లోర్ చేయలేదని.. తనకు అలాంటి క్యారెక్టర్స్ చేయాలని ఉందంటూ మనసులో మాట బయటపెట్టారు తమన్నా. బాహుబలిలో యాక్షన్ సీక్వెన్స్‌లు అదరగొట్టిన తమన్నాకు పూర్తిస్థాయి అడ్వంచరస్ రోల్ చేసే ఆఫర్ ఇచ్చే ఆ దర్శకుడెవరో చూడాలిక.

## "సితార బ్యానర్‌లో శింబు సెటప్?"



మన గళం,సినిమా : తమిళ సూపర్‌స్టార్ సిలంబరసన్ (సింబు) తెలుగులో సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థ సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ శింబుతో సినిమా ఓకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై చిత్ర నిర్మాత నాగవంశీ స్పందించాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ తెలుగుతో పాటు తమిళంలో ఏకకాలంలో తెరకెక్కుతుండగా.. ఈ చిత్రంతో టాలీవుడ్‌కి కొత్త దర్శకుడు పరిచయం కాబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై సితార బ్యానర్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మన్మథ, వల్లభ, మానాడు సినిమాలతో తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు శింబు. రీసెంట్‌గా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన థగ్ లైఫ్‌లో కూడా కీలక పాత్రలో మెరిశాడు. అయితే శింబు చాలా రోజుల తర్వాత తెలుగు సినిమా చేస్తుండటంపై ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది.

## రాజమౌళికి శుభాకాంక్షలు తెలిపిన మహేశ్ బాబు

మన గళం,సినిమా : తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈరోజు తన 52వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. స్టార్ హీరో మహేశ్ బాబు కూడా ఆయన బర్త్ డే విషెస్ తెలిపారు. రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మహేష్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) లో ఓ ప్రత్యేకమైన పోస్ట్ చేశారు. "ఒకే ఒక్కడు ఎస్.ఎస్. రాజమౌళి గారికి జన్మదిన శుభాకాంక్షలు! మీకు భవిష్యత్తులో అన్నీ ఉత్తమంగానే జరగాలని ఆశిస్తున్నాను. అద్భుతమైన పుట్టినరోజు జరుపుకోండి సర్" అంటూ మహేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం వీరిద్దరి కాంబినేషన్‌లో 29 అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ భారీ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే.





## పెళ్లి పీటలెక్కుతున్న త్రిష.. పెద్దలు చూసిన సంబంధానికి గ్రీన్ సిగ్నల్

మన గళం,సినిమా : ఆ తర్వాత మనసుకు నచ్చిన వ్యక్తి దొరికినప్పుడు పెళ్లి చేసుకుంటానని చెప్పిన త్రిష.. కెరీర్ మీద ఫోకస్ పెట్టింది. తాజాగా, ఆమె తల్లిదండ్రులు ఓ సంబంధం చూసారని, దానికి త్రిష గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా టాక్ నడుస్తుంది. తాజా సమాచారం ప్రకారం,చండీఘర్‌కు చెందిన ఓ యువకుడితో త్రిష పెళ్లి సంబంధం ఖాయమైనట్లు తెలుస్తోంది. అతడు ఆస్ట్రేలియాలో స్థిరపడి బిజినెస్ చేస్తున్నట్టు సమాచారం. ఇటీవల తన వ్యాపారాన్ని భారత్‌లో విస్తరించాడని కూడా చెబుతున్నారు. ఇరు కుటుంబాల పెద్దలు ఓకే అనటంతో త్రిష కూడా ఈ సంబంధానికి ఓకే చెప్పినట్లు కోలీవుడ్‌లో చర్చ నడుస్తుంది. అయితే దీనిపై .. త్రిష నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం త్రిష చిరంజీవి హీరోగా నటిస్తున్న భారీ చిత్రం 'విశ్వంభర' లో నటిస్తోంది. అదే సమయంలో తమిళంలో 'కరుప్పు' అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. ఇవే ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రధాన ప్రాజెక్టులు. త్రిషకు గతంలో ఉన్నంత క్రేజ్ ఇప్పుడు లేకపోవడంతో ఈ రెండు సినిమాలపై చాలా ఆశలు పెట్టుకుంది. ఇక బాలీవుడ్‌లో కూడా త్రిష రీఎంట్రీకు ప్లాన్ చేస్తోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఒక్క సినిమాతో బాలీవుడ్ ప్రయాణాన్ని ఆపేసిన త్రిష, ఇప్పుడు మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోందట. మరి తాజాగా త్రిష పెళ్లికి సంబంధించి జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత ఉందనే విషయం తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే. అయితే.. ఏదిఏమైనా తమ అభిమాన నటి పెళ్లి ఈసారి ఖాయమని అంటున్నారు ఆమె అభిమానులు.



## పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' తాజా అప్‌డేట్ ..



మన గళం,సినిమా : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు మరోసారి ఉత్సాహాన్ని కలిగించే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇటీవల విడుదలైన చిత్రం మంచి విజయాన్ని నమోదు చేయడంతో, ఇప్పుడు అభిమానుల చూపు పూర్తిగా ఆయన తదుపరి ప్రాజెక్ట్ "ఉస్తాద్ భగత్ సింగ్ ' మీదే ఉంది. ఇంతకు ముందు ఈ చిత్రం 2026 మహాశివరాత్రి సందర్భంగా విడుదలవుతుందన్న వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అయితే తాజా ఇంటర్వ్యూలో నిర్మాత రవి కిరణ్ ఈ అంశంపై స్పందిస్తూ స్పష్టతనిచ్చారు. రవి కిరణ్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ తన భాగం షూటింగ్ పూర్తిచేశారు. దర్శకుడు హరీష్ శంకర్ రేపటి నుంచి కొత్త షెడ్యూల్ మొదలుపెడుతున్నారు. షూటింగ్‌లో ఇంకా 20 నుంచి 25 రోజుల పని మిగిలి ఉంది. ఆ తర్వాత నిర్మాణం పూర్తవుతుంది. ప్రేక్షకులకి అనుకూలంగా ఉండే డేట్‌ని చూసి మూవీని రిలీజ్ చేస్తామని రవి కిరణ్ అన్నారు.దీంతో సమ్మర్ 2026లో సినిమా థియేటర్లకు వచ్చే అవకాశం ఉన్నట్లు ట్రేడ్ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. అయితే నిర్మాత మాత్రం ఇంకా అధికారిక విడుదల తేదీ నిర్ణయించలేదని చెప్పారు. ఈ సినిమాను హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరూ మళ్లీ కలుస్తుండటంతో అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. ఈ మూవీకి సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ఈ ముగ్గురు కాంబినేషన్‌లో సినిమా వస్తుంది అంటే మరోసారి మాస్ ఫ్యాన్స్ కి పండగే అని చెప్పాలి. చిత్రంలో రాశీ ఖన్నా, శ్రీలీలా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ఇద్దరూ టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉన్న నటీమణులు. బ్యూటీతో పాటు పెర్ఫామెన్స్ పరంగా కూడా ఈ చిత్రానికి వారు కీలకంగా మారనున్నారు. తాజాగా విడుదలైన మూవీ విజయంతో పవన్ స్టార్డమ్ మరింత పటిష్టంగా మారింది. దీని ప్రభావం 'ఉస్తాద్ భగత్ సింగ్'పైన భారీగా కనిపిస్తోంది. పవన్ పాత్ర స్టైల్, పవర్, మాస్ యాంగిల్ అన్నీ కలగలిసిన క్యారెక్టర్‌గా డిజైన్ చేశారని సమాచారం. ఈ సినిమాతోను పవన్ మరో మంచి హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు.



# మత్స్యపరిశ్రమ అభివృద్ధికి కృషి

- ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు
- రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్




మనగళం, కర్నూలు: మత్స పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంకృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. శనివారం నన్నూరు టోల్ గేట్ వద్ద ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వైబ్ ఇన్ రెస్టారెంట్ లో చేపల విలువ ఆధారిత యూనిట్ ను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేపల ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా మత్స్యకారులకు ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపల విలువ ఆధారిత యూనిట్ల ద్వారా మత్స్య పరిశ్రమను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే చేపలతో ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన వంటకాలను అందించడం ఈ రెస్టారెంట్ ప్రత్యేకత అన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ చేపల విలువ ఆధారిత యూనిట్ లో భాగంగా ప్రజల్లో చేపలు, రొయ్యలు, పీతల వినియోగం పై అవగాహన కల్పించే విధంగా జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఈ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 75 శాతం చేపలు, రొయ్యలు, పీతల ఐటమ్ లు ఉంటాయని, మిగిలిన 25 శాతం చికెన్, మటన్ లాంటి వంటకాలు ఉంటాయన్నారు. యూనిట్ యొక్క ధర 50 లక్షలు అని, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి 60 శాతం సబ్సిడీ అందచేయడం జరిగిందన్నారు. మిగిలిన 40 శాతం లబ్ధిదారుని వాటాగా ఉంటుందన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రజారోగ్యం కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి రెస్టారంట్ లు ఏర్పాటు చేయించి ప్రోత్సాహకాలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మత్స్య శాఖ, డిప్యూటీ డైరెక్టర్ డా.రంగనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు

- ప్రభుత్వ నియమనిబంధనలు పాటించాలి
- నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి




మనగళం, నంద్యాల టౌన్ : దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాలలో తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన చట్టం ప్రకారం చర్యలు తప్పవని నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి హెచ్చరించారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయదారులకు, సంబందిత అదికారులకు సూచించారు. షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచినా, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అనే విషయమై పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుందన్నారు. జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏఎస్పీ హామీ ఇచ్చారు.

# బాలీవుడ్ బాడీబిల్డర్ వరీందర్ సింగ్ హఠాన్మరణం



మనగళం, పంజాబీ బాడీబిల్డర్, బాలీవుడ్ నటుడు వరీందర్ సింగ్ (47) హఠాన్మరణం చెందడంతో సినీ, బాడీబిల్డింగ్ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది. శుక్రవారం అతడు హృదయసంబంధిత సమస్యలతో లిలిజలంధర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరగా, చికిత్స పొందుతూ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లులిలి అతని కుటుంబ సభ్యులు తెలిపారు. 2009లో మిస్టర్ ఇండియా టైటిల్ గెలుచుకున్న వరీందర్‌లిలి, అదే జోష్‌తో అంతర్జాతీయ స్థాయిలోనూ తన ప్రతిభ చాటుకున్నాడు. లిలిమిస్టర్ ఆసియా చాంపియన్‌షిప్స్‌లో రెండో స్థానం సాధించిలిలి గట్టిగా పేరు తెచ్చుకున్నాడు. వెజిటేరియన్ బాడీబిల్డర్‌గా ప్రపంచ స్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాడు. శాకాహార జీవనశైలితోనూ అంతటి మస్సిల్ బిల్డ్‌ను ఎలా సాధించవచ్చో తన బయోగ్రఫీ, ఫిట్‌నెస్ వ్లాగ్స్‌లో వివరించుతూ అనేక మందికి ప్రేరణగా నిలిచాడు. బాడీబిల్డింగ్‌లో సత్తా చాటుకున్న తర్వాత లిలివరీందర్ బాలీవుడ్ వైపుకి అడుగుపెట్టి, పలు సినిమాల్లో కీలకపాత్రలు పోషించాడు.లిలి ముఖ్యంగా లిలిసల్మాన్ ఖాన్ నటించిన ‘టైగర్ 3’లో అతని పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుంది. అతడి దేహ ధారణ, స్క్రీన్ ప్రెజెన్స్ బాడీబిల్డర్‌లకు ఉన్న స్టీరియోటైప్స్‌ను బ్రేక్ చేసింది. అతడి మరణ వార్త తెలుసుకున్న అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు.లిలి ఫిట్‌నెస్ ఐకాన్‌గా ఎన్నో మంది చూసిన వ్యక్తి ఇంత త్వరగా మరణించడం షాకింగ్ అని కామెంట్లు పెడుతున్నారు. “బలం ఉన్నా... గుండె జాగ్రత్తగా చూడాలి” అని ఫిట్‌నెస్ నిపుణులు కూడా హార్ట్ హెల్త్‌పై అవగాహన పెంచాలని సూచిస్తున్నారు. ఒక ప్రొఫెషనల్ బాడీబిల్డర్ నుంచి ప్రేరణ పొందిన యువతరం పెద్ద సంఖ్యలో ఉండటంతో, వరీందర్ ఆకస్మిక మరణం వారి మనసులను బాదేసింది.

# ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం




మనగళం, కర్నూలు సిటీ : జిల్లా కేంద్రం కర్నూలులో ఈనెల 16వ తేదీన జరగనున్న ప్రధాని మోడీ జీఎస్టి బహిరంగ సభను విజయవంతం చేయాలని టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కా రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామ కృష్ణ, జనసేన అధ్యక్షులు సురేష్, కూడా చైర్మన్ సోమిశెట్టి పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ ని తగ్గిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజానికానికి వివరించాలని, ప్రజలను చైతన్య పరచాలన్నారు. కర్నూలు జిల్లా లో ప్రధాని మోడీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం అదృష్టంగా భావించి ఐకమత్యంగా విజయవంతం చేయాలని కూటమి శ్రేణులకు వారు పిలుపునిచ్చారు.

# ఆర్కిటిక్ ఓపెన్‌లో మెరుపు - సెమీస్‌కు దూసుకెళ్లిన అన్మోల్ ఖర్బ్



మనగళం, భారత బ్యాడ్మింటన్‌కు మరో కొత్త నక్షత్రం వెలుగుతుందని సూచించే ప్రదర్శనను యువ షట్లర్ అన్మోల్ ఖర్బ్ అందించింది.లిలి ఫిన్‌లాండ్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక లిలిఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లిలిలో అద్భుతమైన ఆటతీరుతో ఆమె సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో 18 ఏళ్ల అన్మోల్, డెన్మార్క్‌కు చెందిన అమేలి షూల్జ్‌ను 21%-15, 21-%14 సెట్స్ తేడాతో చిత్తుగా ఓడించింది.లిలి మొదటి నుంచే మ్యాచ్‌పై కంట్రోల్ సాధించిన అన్మోల్, అటాకింగ్ షాట్లు, నెట్ గేమ్‌తో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వలేదు. సూపర్ 500 స్థాయి టోర్నీలో సెమీస్టేజ్‌కు చేరడం అన్మోల్ కెరీర్‌లో ఇదే మొదటిసారి.లిలి అంతర్జాతీయ వేదికపై ఇంత త్వరగా ప్రభావం చూపిన ఈ యువతిపై ప్రస్తుతం లిలిభారత బ్యాడ్మింటన్ అభిమానులు పెద్ద ఆశలు పెట్టుకున్నారు.లిలి పీవీ సింధు, సైనా నెహ్వాల్ తర్వాత వచ్చే తరం టాలెంట్‌లో అన్మోల్ పేరు ముందుసారిగా వినిపించడం, దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆటగాళ్ల ప్రపంచంలో 18 ఏళ్ల వయసులోనే ఇలాంటి ప్రదర్శన ఇవ్వడం చిన్న విషయం కాదు.లిలి ఆత్మవిశ్వాసం, వేగం, టెక్నిక్‌మూడింటినీ సమతూకంగా చూపిన అన్మోల్, సెమీస్‌లో కూడా తన దూకుడు కొనసాగిస్తుందని అభిమానులు నమ్ముతున్నారు. ప్రస్తుతం భారత బ్యాడ్మింటన్‌కు అవసరమైనది ఇలాంటి ఫ్రెష్ ఎనర్జీ.లిలి ఆ గ్యాప్‌ను అన్మోల్ నింపగలదనే నమ్మకం కోచ్‌లు, ట్రేడ్ వర్గాల్లో పెరుగుతోంది. సెమీఫైనల్ మ్యాచ్‌కు దేశం మొత్తం ఆమెపై దృష్టి పెట్టింది.

# న్యూజిలాండ్ మహిళల జట్టు బోణీ.. బంగ్లాపై 100 పరుగుల తేడాతో ఘన విజయం

మనగళం, మహిళల వన్డే ప్రపంచకప్‌లో కొంతకాలంగా విజయానికి దూరంగా ఉన్న లిలిన్యూజిలాండ్ జట్టు ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది.లిలి గువాహటిలో జరిగిన మ్యాచ్‌లో లిలిబంగ్లాదేశ్‌పై 100 పరుగుల తేడాతో కివీస్ ఘన విజయం నమోదు చేసిందిలిలి, దీంతో ఈ టోర్నమెంట్‌లో తమ ఖాతాలో తొలి విజయాన్ని సాధించింది. 228 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్, న్యూజిలాండ్ బౌలర్ల ధాటికి నిలదొక్కుకోలేకపోయింది.లిలి కేవలం లిలి39.5 ఓవర్లలో 127 పరుగులకే ఆలౌట్ అవుతూలిలి భారీ పరాజయం పాలైంది. లిలిజెస్ కెర్ (3/21), లీ తుహుహు (3/22)లిలి లు కివీస్ బౌలింగ్ అటాక్‌కి స్పిన్, పేస్ మిశ్రమంతో బలాన్నిచ్చారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన లిలికివీస్ జట్టు 50 ఓవర్లలో 227/9లిలి స్కోరు చేసింది. ప్రారంభంలో వికెట్లు కోల్పోయినప్పటికీ, లిలిబ్రూక్ హాలీడే (69), సోఫీ డివైన్ (63)లిలి కీలక అర్ధసెంచరీలు కొట్టి ఇన్నింగ్స్‌కు మెరుగైన ప్లాట్‌ఫామ్ ఇచ్చారు. లిలినాలుగో వికెట్‌కు వీరిద్దరూ 112 పరుగుల విలువైన భాగస్వామ్యంలిలి నమోదు చేయడం జట్టుకు కీలకం అయింది. బంగ్లాదేశ్ తరఫున రబేయా (3/30)లిలి బౌలింగ్‌లో మెరుపు మెరిపించినా, మిగతా బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు. ఈ విజయం న్యూజిలాండ్‌కు నమ్మకాన్ని తిరిగి తెచ్చింది.లిలి ఇక మిగతా మ్యాచ్‌ల్లో ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగేందుకు ఇది బలమే అవుతుందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. కివీస్ బౌలర్లు ఛేదనను సులభంగా చేసిన తీరు, టాప్ ఆర్డర్ నుండి వచ్చిన విలువైన రన్స్ – ఈ విజయానికి కారణమయ్యాయి.ఈ గెలుపుతో న్యూజిలాండ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో ఉత్సాహం



మనగళం, మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ గ్రౌండ్స్ ఉత్సాహంతో మార్మోగుతున్నాయి. మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంతరజిల్లాల నుంచి మొత్తం 26 జట్లు హాజరై తమ ప్రతిభను చాటుకునేందుకు మైదానంలోకి దిగాయి. ఓపెనింగ్ డే నుంచే పోటీల్లో హెూరాహెూరి జోరు కనిపించింది. ఉమ్మడి పాలమూరు జిల్లాల జట్లు శుభారంభం చేస్తూ ప్రేక్షకుల చప్పట్లతో మైదానాన్ని సందడి చేశాయి.

- మహబూబ్‌నగర్ జట్టు 09–01 తేడాతో వికారాబాద్‌పై డామినేట్ చేసింది.
- నాగర్‌కర్నూల్ జట్టు 06–03తో కామారెడ్డిని ఓడించింది.
- మరో మ్యాచ్‌లో లిలినాగర్‌కర్నూల్ 07–01తో నారాయణపేటపై ఘనవిజయం సాధించింది.లిలి
- మహబూబ్‌నగర్ జట్టు 16–01 భారీ తేడాతో పెద్దపల్లిని చిత్తు చేసింది.
- గద్వాల జట్టు 10–08 తేడాతో వనపర్తిపై విజయం సాధించింది.

పోటీలను ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, విక్రమాదిత్యారెడ్డిలిలి ప్రారంభించారు. ఉదయం నుంచే గ్రౌండ్ చుట్టూ ప్రేక్షకుల రద్దీ కనిపించగా, స్థానిక క్రీడాభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. మరిన్ని మ్యాచ్‌లు కీలక దశలోకి అడుగుపెట్టనున్న నేపథ్యంలో ఈ టోర్నీపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దృష్టి నెలకొంది.లిలి క్రీడాకారుల ప్రతిభ, ఫిట్‌నెస్, స్ట్రాటజీఅన్నింటికీ పరీక్ష సమయం వచ్చేసింది!


Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310